## క్లుప్తంగా

### డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి



వినతిపత్రం అందిస్తున్న బీజేపీ నాయకులు

వేములవాడఅర్బన్: వేములవాడ అర్బన్ బీజేపీ మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో మిడ్‌మానేరు ముంపు గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న ఇళ్ల నష్టపరిహారం, పట్టాలు, ప్యాకేజీ వెంటనే అందించాలని వేములవాడ డిప్యూటీ తహసీల్దార్ సురేశ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్వాసితులకు ప్రభుత్వం ఇస్తానన్న రూ. 5 లక్షల4 వేలు వెంటనే అందించాలన్నారు. నిర్వాసితులకు ఉపాధి కల్పించాలన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రం మహేశ్, సీనియర్ నాయకులు లింగంపల్లి శంకర్, ఏరెడ్డి రాజిరెడ్డి, చంద్రగిరి ప్రశాంత్, శంకర్, బీరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రమేశ్, రాజు, శ్రీనివాస్, సంజీవ్‌రెడ్డి, అరవింద్, పవన్, శ్రీధర్ తదితరులు ఉన్నారు.

### కార్యాలయానికి బోర్డు ఏర్పాటు



సాక్షి స్పందన

కోనరావుపేట: మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయానికి బోర్డు ఏర్పాటు చేశారు. 'ఇది ఏ కార్యాలయం' అనే శీర్షికన ఈనెల 15న సాక్షిలో వచ్చిన కథనానికి అధి కారులు స్పందించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిందే. సాక్షి కథనానికి స్పందించిన రెవెన్యూ అధికారులు కార్యాలయానికి బోర్డు ఏర్పాటు చేశారు.

### సద్వినియోగం చేసుకోవాలి

ఎల్లారెడ్డిపేట: లే అవుట్స్ క్రమబద్ధీకరణను ప్రజలు సద్వినియోగం చేసుకొని లబ్ధిపొందాలని మండల పంచాయతీ అధికారి జోగం రాజు కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడారు. మండలంలో క్రమబద్ధీకరణ కోసం 2,630 దరఖాస్తులు ఆమోదం పొందాయన్నారు. ఇందులో ఇప్పటివరకు 357 మంది ఫీజులు చెల్లించి లబ్ధిపొందారన్నారు. ఇంకా మండలంలో ఎల్ఆర్ఎస్ ఫీజులు చెల్లించాల్సిన వారు 2,273 మంది ఉన్నట్లు చెప్పారు. 25 శాతం రాయితీకి ఐదురోజులు మాత్రమే గడువు ఉందన్నారు. మండలంలోని 2,273 మంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

### ఘనంగా చౌడాలమ్మ జాతర

కోనరావుపేట: మండలంలోని సుద్దాలలో బుధవారం చౌడాలమ్మ జాతర ఉత్సవాలు ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీ నర్సింహరావు, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. వారివెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, నాయకులు రాఘవ రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ బండ నర్సయ్య, వైస్‌చైర్మన్ కాశవేని మహేశ్, నాయకులు మహేశ్, శ్రీనివాస్, రాజయ్య, మల్లయ్య, ఎల్లయ్య, పర్శరాములు, రాజు, సుమన్, మహేశ్, మంజుల, తదితురులు ఉన్నారు.

### చలివేంద్రాలు ప్రారంభం



మండెపల్లిలో చలివేంద్రం ప్రారంభిస్తున్న నాయకులు

తంగళ్లపల్లి: మండలంలోని సారంపల్లి, మండెపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు మునిగెల రాజు, చెన్నమనేని ప్రశాంత్‌లు బుధవారం చలివేంద్రాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండుటెండల్లో ప్రజల దాహార్తి తీర్చేందుకు గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో చలివేంద్రాలను ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తంచేశారు.పంచాయతీ కార్యదర్శులు ప్రశాంత్, సమీర్, నాయకులు పాల్గొన్నారు.

### వాటర్‌ప్లాంట్..



వాటర్‌ప్లాంట్ ప్రారంభిస్తున్న ఎంఈవో

ముస్తాబాద్: మండలకేంద్రంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థులు అందించిన వాటర్‌ప్లాంట్‌ను ఎంఈవో నిమ్మ రాజిరెడ్డి బుధవారం ప్రారంభించారు. పాఠశాలలో చదివిన ఎస్సెస్సీ 1984–85 బ్యాచ్ విద్యార్థులు రూ.80వేల విలువ చేసే వాటర్‌ప్లాంట్‌ను అందించారని ఎంఈవో తెలిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల బ్యాచ్ కన్వీనర్ నార్ల శ్రీనివాస్, ఎల్లమ్మల లక్ష్మణ్, నసిరుద్దీన్, రవి, శ్రీనివాస్‌రావు, సతీశ్, మెంగని లింగం, ప్రభాకర్‌రెడ్డి, మల్లేశం, గోపాల్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహారెడ్డి, దూలం లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ప్రమాదకరంగా కాజ్‌వే



గంభీరావుపేట: సిద్దిపేట, కామారెడ్డి ప్రధాన రహదారి.. నిత్యం వందలాది వాహనాలు తిరిగే రోడ్డు.. గంభీరావుపేట మండలకేంద్రం నుంచి లింగన్నపేటకు వెళ్లే రోడ్డుపై కాజ్‌వే దెబ్బతిని నెలలు గడుస్తున్నా దానిని పట్టించుకునే వారు కరువయ్యారు. రాళ్లు అడ్డుగా పెట్టి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. ప్రమాదమని తెలిసినా అధికారులు పట్టించుకోవడం లేదు. వెంటనే మరమ్మతులు చేపట్టాలని ప్రయాణికులు, వాహనదారులు కోరుతున్నారు.

### డేంజర్ డ్రైనేజీ..



ఎల్లారెడ్డిపేట: మండలంలోని వెంకటాపూర్ గ్రామపంచాయతీలోని నాలుగో వార్డులో డ్రైనేజీలు ప్రమాదకరంగా ఉన్నాయి. డ్రైనేజీల వరకు సీసీరోడ్డు వేయకుండా వదిలేయడంతో వాహనదారులు, చిన్నారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అంతేకాకుండా మురుగుకాలువల్లోని సిల్టు తొలగించకపోవడంతో దుర్వాసన వస్తోంది. దీంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



బోయినపల్లి: బోయినపల్లి ప్రైమరీ పాఠశాల పరిసరాల్లో ఉన్న చేతి పంపు కొద్ది రోజులుగా పనిచేయడం లేదు. చేతి పంపు పనిచేయకపోవడంతో చుట్టు పక్కన ప్రజలు నీటికోసం ఇబ్బంది పడుతున్నారు. వేసవిలో ఈ చేతిపంపు ద్వారా స్థానికుల నీటి అవసరాలు తీర్చేలా అధికారులు చూడాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : అభిషేక్‌రావు
ఇంట్రా, ఏఈ, బోయినపల్లి, సెల్‌నంబర్ : 7702102455

**వాట్సాప్ చేయండి..**

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

# విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి



వీర్నపల్లి: మాట్లాడుతున్న కో ఆర్డినేటర్ రోజా

వీర్నపల్లి: మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో మహిళా శిశు సంక్షేమ శాఖ, మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పోక్సోచట్టంపై మహిళా సాధికారత కోఆర్డినేటర్ రోజా బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు క్రమ శిక్షణతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సి పాల్ అశోక్, ఉపాధ్యాయులు, జనరల్ స్పెషలిస్ట్ దేవిక, తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట: విద్యార్థులు స్వీయ క్రమశిక్షణతో మెలగాలని మహిళా సాధికారత కోఆర్డినేటర్ రోజా అన్నారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ. మహిళా సాధి కారత కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శివకుమార్ రెడ్డి, ఉపాధ్యాయులు, జనరల్ స్పెషలిస్ట్ దేవిక, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

### పాఠశాల తనిఖీ



వీర్నపల్లి: మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలను జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదో తరగతి పరీక్ష కేంద్రం, మధ్యాహ్న భోజనం, తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. వేసవి దృష్ట్యా విద్యార్థులకు తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. మండల విద్యా అధికారి శ్రీనివాస్, ఉపాధ్యాయులు రమేశ్ ఉన్నారు.

### నవోదయకు ఎంపిక



గాయత్రి

వేములవాడరూరల్: వేములవాడ మండలం హన్మాజీపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని నగరం గాయత్రి జవహర్ నవోదయలో సీటు సాధించినట్లు హెచ్ఎం తిరుమల జగన్నాథచార్యులు పేర్కొన్నారు. రూరల్ ఎంఈవో లోకిని కిషన్, కాంప్లెక్స్ హెచ్ఎం చిట్నేని శ్రీకాంత్ రావు, ఉపాధ్యాయులు రమాదేవి, సరోజ, అరుణ, భవిత, సతీశ్, కిరణ్ లు విద్యార్థినిని అభినందించారు.





అప్పాల రోహిత్ అద్వైత్ నాయక్

కోనరావుపేట: మండలంలోని పలువురు విద్యార్థులు జవహర్ నవోదయకు ఎంపికయ్యారు. మండలంలోని నాగారం గ్రామానికి అప్పాల భూషణం–వనిత కుమారుడు రోహిత్, నిమ్మపల్లి గ్రామానికి చెందిన భూక్యా అద్వైత్‌నాయక్, గొట్టిముక్కుల శ్రీతన్‌లు నవోదయ విద్యాలయంలో సీ టు సాధించారు. వీరిని గ్రామస్తులు అభినందించారు.



శ్రీతన్

# రైతుల సంక్షేమమే సహకార లక్ష్యం



మాట్లాడుతున్న కృష్ణమూర్తి

ఎల్లారెడ్డిపేట: రైతుల సంక్షేమమే సహకార ప్రాథమిక వ్యవసాయ సంఘం లక్ష్యంగా పనిచేస్తుందని, ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. కోటి యాభై లక్షల దీర్ఘకాలిక రుణాలు ఇచ్చినట్లు సింగిల్‌విండో వైస్ చైర్మన్ బుగ్గ కృష్ణమూర్తి అన్నారు. వైస్ చైర్మన్ కృష్ణమూర్తి అధ్యక్షతన బుధవారం సింగిల్‌విండో మహాజన సభ నిర్వహించారు. రూ. 5కోట్ల స్వల్ప కాలిక రుణాలను రైతులకు అందజేశామన్నారు. ఈ ఏడాది సంఘం ఆధ్వర్యంలో పలు గ్రామల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుంచి లక్ష క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. రానున్న రోజుల్లో సంఘం తరపున రైతులకు మరిన్ని సేవలు అందిస్తామన్నారు. సమావేశంలో డైరెక్టర్లు సత్తిరెడ్డి, పెంజర్ల నారాయణ, రాణవేణి లక్ష్మణ్, నరహరి, మర్రి నారాయణరెడ్డి, కార్యదర్శి కొండ శశిధర్‌గౌడ్, రైతులు పాల్గొన్నారు.

### కేంద్ర సహాయ మంత్రిపై ఠాణాలో ఫిర్యాదు



ఎస్సై గణేశ్‌కు ఫిర్యాదు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ముస్తాబాద్: కేంద్ర హోంశాఖ సహాయమంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌పై ముస్తాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్ తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్‌పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశామన్నారు. బీదర్‌లో కేసీఆర్ దొంగ నోట్లు ముద్రించారంటూ నిరాధారమైన ఆరోపణలు చేసిన సంజయ్‌కుమార్‌పై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి, జహంగీర్, బైతి నవీన్, శ్రీనివాస్, వంగూరి దిలిప్, మల్లారెడ్డి, సురేశ్, వెంకటేశ్, అంజనేయులు, కరుణాకర్ తదితరులున్నారు.

### కేటీఆర్ సేన పేరుతో భూ దందాలు

- బీజేపీ మండల అధ్యక్షుడు అంజాగౌడ్



మాట్లాడుతున్న అంజాగౌడ్

ముస్తాబాద్: కేటీఆర్ సేనతో పేరుతో భూ దందాలు చేసే వారికి కేంద్ర మంత్రిని విమర్శించే స్థాయి లేదని బీజేపీ మండల అధ్యక్షుడు మెరుగు అంజాగౌడ్ విమర్శించారు. ముస్తాబాద్ బీజేపీ కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. కొందరు సేనల పేరుతో దందాలు చేస్తున్నారన్నారు. గతంలో కేసీఆర్, కేటీఆర్ చిత్రపటాలను గాడిదలపై ఊరేగించి, ఇప్పుడు వారి పేరుతో పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ పేరు చెప్పుకునేందుకు ఇష్టపడక కేటీఆర్ సేన పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. కేటీఆర్ సేన అనే పేరుతో జరుగుతున్న కార్యక్రమాలను కేటీఆర్ అంగీకరిస్తాడా.. అని ప్రశ్నించారు. జిల్లా కార్యదర్శి మీస సంజీవ్, సొల్ల క్రాంతి, బాద నరేశ్, చిట్నేని శ్రీనివాస్‌రావు, మెంగని మహేందర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

### ఇసుక ట్రాక్టర్ పట్టివేత



ఇల్లంతకుంట: మండలంలోని కందికట్కూర్ సమీపంలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై కే శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. వివరాల్లోకి వెళ్తే... గ్రామానికి చెందిన దొమ్మాటి అజయ్ (22) ట్రాక్టర్‌లో అక్రమంగా ఇసుక తరలిస్తుండగా తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పట్టుకున్నారు. పోలీస్‌స్టేషన్‌కు తరలించి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

**వెంకట్రావుపేటలో ఇసుక టిప్పర్..**

ఇల్లంతకుంట: ఇసుకను టిప్పర్‌లో అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. వెంకట్రావుపల్లి శివారులో సిద్దిపేట మండలం నారాయణరావుపేటకు చెందిన మల్కి నగేష్ తన టిప్పర్‌లో ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా పోలీసులు పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

### అదనపు కట్నం కోసం వేధిస్తున్న ముగ్గురిపై కేసు

ఎల్లారెడ్డిపేట: రాచర్లగొల్లపల్లికి చెందిన పోతుల శిరీష అనే వివాహితను అదనపు కట్నం కోసం వేధిస్తున్న భర్త, అత్తమామలపై బుధవారం పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై రమాకాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. శిరీషకు రామారెడ్డి మండలం పోషానిపేటకు చెందిన పోతుల రాజిరెడ్డితో నాలుగేళ్ల క్రితం వివాహమైంది. రెండేళ్లుగా భర్త రాజిరెడ్డి, అత్త మామలు పోతుల నర్సవ్వ, మోహన్ రెడ్డి అదనంగా రూ. 3లక్షలు తేవాలని శిరీషను వేధిస్తున్నారు. బాధితురాలు పోలీసులను ఆశ్రయించగా ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమాకాంత్ పేర్కొన్నారు.

**దాడి ఘటనలో మరొకరికి..**

సిరిసిల్ల కల్చరల్: దాడిఘటనలో ఒకరికి ఏడాది జైలు విధిస్తూ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ తీర్పు వెల్లడించినట్లు పట్టణ సీఐ కృష్ణ తెలిపారు. గాంధీనగర్‌కు చెందిన అంకారపు ప్రభాకర్ 2017 జూన్ 4న తన ఇంటికి వేలాడదీసిన టులెట్ బోర్డును పొరుగిళ్లకు చెందిన కాముని వనిత, అరుణ, వడ్డెపెల్లి సుజాత తొలగించారని భావించి వారిని అసభ్య పదజాలంతో దూషిస్తూ కర్రతో దాడికి పాల్పడినట్లు బాధితులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. కోర్టు మానిటరింగ్ ఎస్సై శ్రావణ్ ఆధ్వర్యంలో పది మంది సాక్షులను విచారించారు. నేరం రుజువైనందున ప్రభాకర్‌కు ఏడాది జైలుశిక్షతో పాటు రూ.5వేల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

### బండి సంజయ్‌ను విమర్శిస్తే సహించం




మాట్లాడుతున్న దుమాల శ్రీకాంత్

సిరిసిల్లటౌన్: కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌ను విమర్శిస్తే సహించబోమని బీజేపీ సీనియర్ నాయకుడు దుమాల శ్రీకాంత్ అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బండి సంజయ్ కరీంనగర్ నియోజకవర్గ అభివృద్ధి ఎన్నో నిధులు తెచ్చారన్నారు. పదేళ్ల పాటు రాష్ట్రాన్ని దోచుకున్న బీఆర్ఎస్ నేతలు ఇకపై అనుచిత వ్యాఖ్యలు చేయొద్దని సూచించారు. సమావేశంలో నాయకులు పల్లికొండ నర్సయ్య, ఒడ్నాల శేఖర్, సుంకరి బాలకిషన్, గాలి శ్రీనివాస్, వెలిశాల అభినయ్, సిద్ధి దేవరాజు, బండారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలో ఏఈవోకు గాయాలు

తంగళ్లపల్లి: కస్బెకట్కూర్ క్లస్టర్‌కు వ్యవసాయ విస్తరణ అధికారిణి (ఏఈవో)గా పనిచేస్తున్న చెన్ని అనూషకు రోడ్డు ప్రమాదంలో స్వల్పగాయాలయ్యాయి. రోజువారీగా విధులకు హాజరైన ఆమె కలెక్టరేట్‌లో సమావేశం ఉండగా మధ్యాహ్నం కస్బెకట్కూర్ నుంచి సిరిసిల్లకు స్కూటీపై బయలుదేరింది. తంగళ్లపల్లి వద్దకు చేరుకోగానే వైన్‌షాపు వద్ద స్కూటీని కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆమెకు స్వల్ప గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఆమెను సిరిసిల్లలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.

**సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ**

తంగళ్లపల్లి: మండలంలోని రామన్నపల్లెలో పలువురికి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మందాటి తిరుపతి యాదవ్ సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. కొలపురి నర్సయ్యకు రూ.60 వేలు, కట్ల రమ్యకు రూ.20విలువైన చెక్కులు మంజూరుకాగా పంపిణీ చేశారు. ఇక్కడ గ్రామశాఖ అధ్యక్షుడు ఆత్మకూరు నాగరాజు, గ్రామస్తులున్నారు.

# మడేలేశ్వరస్వామి ఆలయంలో పూజలు



ఆలయంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వేములవాడఅర్బన్: వేములవాడ మండలంలోని చింతాల్‌ఠాణాలో జరుగుతున్న శ్రీ మడేలేశ్వరస్వామి వారి కల్యాణ మహోత్సంలో భాగంగా స్వామివారిని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహరావు, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. సెస్ డైరెక్టర్ హరిచరణ్‌రావు, రాఘవరెడ్డి, రవి, బండ నర్సయ్య, ఆ ర్సీరావు, బాబు, అభిమన్యు, తదితరులు ఉన్నారు.

### సీసీరోడ్డు పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న బీజేపీ నాయకులు

చందుర్తి: మండలంలోని మల్యాలలో సీసీ రోడ్డు నిర్మాణానికి బీజేపీ నాయకులు బుధవారం భూమిపూజ చేశారు. ఎంపీ నిధుల నుంచి రూ.5లక్షల మంజూరుకాగా సీసీరోడ్డు పనులకు భూమిపూజ చేశారు. బీజేపీ నాయకులు సతీశ్, పాటి సుధాకర్, శ్రీనివాస్, దివ్య సాగర్, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: మండలంలోని దాచారంలో రూ. 15లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు పనులను బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామశాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏఎంసీ డైరెక్టర్ నర్సింగ్గం, ఏఎంసీ డైరెక్టర్ నర్సింగ్గం, గ్రామపంచాయతీ కార్యదర్శి బాలరాజు, కాంగ్రెస్ నాయకులు ఐరెడ్డి మహేందర్ రెడ్డి, బాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### బీమాచెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న సెస్ సిబ్బంది

ఇల్లంతకుంట: మండలంలోని రేపాక గ్రామానికి చెందిన మొగిలోజు రంగయ్య కొన్ని నెలల క్రితం విద్యుదాఘాతంతో మృతిచెందాడు. బాధిత కుటుంబానికి సెస్‌నుంచి మంజూరైన రూ.5లక్షల చెక్కును మండల సెస్ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, ఏఈ నగేశ్‌కుమార్, బుధవారం బాధిత కుటుబానికి అందజేశారు. ఇక్కడ సెస్ సిబ్బంది, తదితరులున్నారు.

**పోతుగల్‌లో తైబజార్ వేలం**

ముస్తాబాద్: ముస్తాబాద్ మండ లం పోతుగల్ గ్రామపంచాయతీలో తైబజార్‌కు వేలం నిర్వహించినట్లు పంచాయతీ కార్యదర్శి ఆఫర్ తెలిపారు. రూ.78వేలకు మహిపాల్ తైబజార్ దక్కించుకున్నాడన్నారు. 2025–26 సంవత్సరానికి గాను తైబజార్ వసూళ్లకు అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు.

# ఇందిరమ్మ మోడల్‌హౌస్ పనులకు బ్రేక్ !

- ప్రస్తుత స్థలంలో భవనం వద్దని అభ్యంతరం
- బేస్‌మెంట్ లెవల్‌లో నిలిచిన పనులు
- వేరేచోట స్థలం చూపిస్తే అక్కడ నిర్మిస్తాం : హౌసింగ్ డీఈ



బేస్‌మెంట్ లెవల్‌లో నిలిచిన పనులు

బోయినపల్లి: మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ పరిసరాల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ పనులకు బ్రేక్ పడింది. పలువురు ఆ స్థలంలో నిర్మాణం వద్దని అభ్యంతరాలు తెలపడంతో పనులు నిలిచిపోయాయి. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదివారం మోడల్ హౌస్ నిర్మాణ పనులు పరిశీలించి కార్యాలయానికి అడ్డుగా ఉందని, ఎంపీడీవో ఆఫీస్‌కు పార్కింగ్‌కు ఇబ్బంది అవుతుందని.. పలువురు ఇక్కడ నిర్మించవద్దని అభ్యంతరం చెబుతున్నారని వేరే స్థలంలో భవనం నిర్మించాలని అధికారులకు సూచించారు.

**ప్రజాధనం వృథా**

ప్రతీ మండలంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ కం హౌసింగ్ ఏఈ కార్యాలయం నిర్మించాలని ప్రభుత్వ ఆదేశాలున్నాయి. అధికారుల సూచనలతో ఎంపీడీవో కార్యాలయ పరిసరాల్లో కొద్ది రోజుల క్రితం మోడల్ హౌస్ నిర్మాణ పనులు ప్రారంభించినట్లు హౌసింగ్ డీఈ తెలిపారు. బేస్‌మెంట్ లెవల్ వరకు పనులు పూర్తయ్యాయి. డోర్లు, కిటికీల సామగ్రి తెచ్చారు. ఈ క్రమంలో కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కూస రవీందర్, మాజీ జెడ్పీటీసీలు బొలుమాల శంకర్, పులి లక్ష్మిపతి ఎంపీడీఓ కార్యాలయం పక్కకే ఎలా మోడల్ హౌస్ నిర్మిస్తారని సంబంధిత అధికారులను ప్రశ్నించారు. కార్యాలయానికి వచ్చే వాహనాలు పార్కింగ్ ఎలా చేస్తారని, ఎంపీడీవో ఆఫీస్‌కు వచ్చేవారు ఎలా వస్తారని తెలపడంతోపాటు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి సైతం తీసుకెళ్లారు. ఎమ్మెల్యే మోడల్ హౌస్ నిర్మిస్తున్న ప్రదేశాన్ని చూసి వేరే స్థలంలో నిర్మించాలని సూచించారు. దీంతో రూ.లక్ష మేర ప్రజాధనం వృథా అయినట్లేనని ప్రజలు వాపోతున్నారు. ఈ విషయమై హౌసింగ్ డీఈ సాజిద్‌ను వివరణ కోరగా మొదట చూపించిన స్థలంలో మోడల్ హౌస్ నిర్మాణం వద్దని పలువురు అభ్యంతరం చెబుతున్నారని, అధికారులు వేరేచోట స్థలం కేటాయిస్తే అక్కడ మోడల్ హౌస్ నిర్మాణం చేపట్టేందుకు పై అధికారులకు నివేదిక అందించి నిర్మాణానికి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**బోరు మోటారు ప్రారంభం**

వీర్నపల్లి: మండలకేంద్రంలోని ఈజీఎస్ ఆఫీస్ ముందు వేసిన బోరు బావికి మోటార్ ఏర్పాటు చేయగా మిషన్ భగీరథ ఏఈ అనిల్ బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మిషన్ భగీరథ సిబ్బంది ఉన్నారు.